---

అశ్వమేధ యాగానికి జయము జయము జయము

రామయ్య తండ్రి రాజ్యానికి శుభము శుభము శుభము

మధురమైన సమయమిది మరపురాని సమయమిది

మనోవాంచలాన్నీ దీర్చు బలే మంచి సమయమిది ||పల్లవి||

సర్వేజన సుఖినో భవంతు

ప్రజా క్షేమమునకు క్రతువు జరుగుచున్నది హరి ఓం ....

సర్వ పాపములు నేటితో సమయుచున్నవీ హరి ఓం ....

దిక్పాలకులారా ఓ దేవదేవులారా దివ్యమైన మీ వాక్కుల దీవించండి||పల్లవి||

పాడిపంటలుతో వర్ధిల్లాలి సౌభాగ్యంతో ప్రజలంతా తులతూగాలి

రఘువంశం కీర్తి దిశల రాణ కెక్కాలి రాజలోకమెల్ల తలలు వంచి మ్రొక్కాలి ||పల్లవి||

మంగలమగు మంగలమగు మహా యోదులారా

విభుని ఋణం తీర్చుకోండి వీరపుత్రులారా

అవమానం రాకుండా అపజయమ్ము లేకుండా

విజయమైన మరణమైన వెనుదీయక గెల్చి రండి ||పల్లవి||

అస్వమునకు వెన్నుగాచి తిరుగుచుందుము

హరి హరాదులడ్డమైన లెక్క చెయ్యము

మిన్ను విరిగి పై బడినా మేరువు తలక్రిందైనా

ధైర్యం విడనాదము శౌర్యం గోల్పోము ||పల్లవి||



www.telugulyrics.org